# ప్రేమ - పిచ్చి - ఒక్కటే

"ఒరేయ్-అంతా ఇటురండిరా" అని అరిచాడు కుమార్.

మిగతా అయిదుగురూ పరుగునవచ్చి గుమిగూడారు.

కుమార్ ఆ ఇంటిముందున్న సైన్‌బోర్డు నుచూపుతూ, "ఇటు చూడండి" అన్నాడు. అంతా ఆ బోర్డువైపు చూశారు.

"ఇదే మనకు కావలసిన ఇల్లు" అన్నాడు శర్మ.

"టి. కైలాసరావు ..." ఆ బోర్డు మీద వ్రాసివున్న పేరును బిగ్గరగా చదివేశాడు చిదానందం.

"ఇంకా ఆలస్యం ఎందుకూ-లోపలికి పదండి" అంటూ భాస్కరం తొందర చేశాడు.

ఎవరూ సమాధానం ఇవ్వలేదు. చిదానందం మాత్రం ధైర్యంగా ఇంటి కాంపౌండుదాటి, వరండాలోకివెళ్ళి బిగ్గరగా "కైలాసరావుగారూ! అని పిలిచారు. అతని ననుసరించి మిగిలినవాళ్ళంతా వరండాలోకి చేరుకున్నారు.

లోపలి కిటికీకి గొలుసుతో కట్టివేసివున్న కుక్క "భౌభౌ" మంటూ పలుకరించింది

ఆ కిటికీకి కొంచెం ప్రక్కగా జరిగి "కైలాసరావుగారూ!" అని కేకవేశాడు కుమార్,

సదాశివరావు తనచేతిలో వున్న పళ్ళబుట్టను భారంగా అక్కడున్న బల్లమీదకు దించి, తనుకూడా ఆ ప్రక్కనే కూర్చున్నాడు.

కొన్ని నిమిషాలు గడచిన తర్వాత, ఇంట్లోనుంచి నౌకరువచ్చాడు. "అయ్యగారు పూజచేసు కొంటున్నారు కూర్చోండి" అంటూ అక్కడున్న బల్ల చూపించి, మళ్ళీ లోపలికివెళ్ళిపోయాడు.

"కైలాసరావుగారు పూజ చేస్తుంటారు గావును" అన్నాడు సత్యం.

కుమార్ సత్యాన్ని గద్దించాడు. 'ఇస్సు-పూరోŏ' అంటూ.

సదాశివరావు లేచి. ఆ ప్రక్కనే మొక్కలకు నీళ్ళుపెడ్తున్న తోటమాలిదగ్గరకెళ్లాడు. కుమార్ కూడా లేచి. వెనకాలేవెళ్ళి సదాశివరావు జబ్బపుచ్చుకొని లాక్కొచ్చి, 'ఎక్కడికీ?' అన్నాడు.

అడివి శివసుబ్రహ్మణ్యం

"తోటమాలి దగ్గర అగ్గిపెట్టె వుందేమోనని" సదాశివరావు బిక్కముఖంతో అన్నాడు.

శుభవార్త

డాక్టర్లకు సాధ్యము కానివి, వదలివేయబడిన అన్ని వ్యాధులు చికిత్స చేయబడును కుష్ఠు, బొల్లి కేన్సర్, క్షయ, పిచ్చి నపుంసకత్వము సంతానము లేనివారు కూడా శ్రీయోగిగారి చికిత్సవలన సంపూర్ణ ఫలమును బడయగలరు.

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును. ఈ చికిత్సవల్ల దేహములో వున్న వ్యాధులు తొలిగి పోవుటయే గాక నూతన యవ్వనము కలుగును. వివరములు కోరువారు పోష్టు ఖర్చులకు ఒక రూపాయి పంపవలెను.

అడ్రసు :
యోగాశ్రమము
పోష్టు: పెదవాల్తేరు
విశాఖపట్నము-3

"సిగరెట్టు వెలిగించటానికేనా? కుమార్ కోపంగా అడిగాడు.

అవునన్నట్లుగా మౌనందాల్చాడు సదాశివరావు.

"పిచ్చిపిచ్చి వేషాలేస్తే ఎముకలేరేస్తాను జాగ్రత్త" కుమార్ తన కుడిచేతి చొక్కాను మడతపెడుతూ బెదిరించాడు.

సదాశివరావు భయంభయంగా గెడ్డం దువ్వుకున్నాడు మునివేళ్ళతో,

అబ్బాయిల కాలేజీలో రెండోసంవత్సరం బి.ఎస్సీ. చదువుతున్న సదాశివరావు, అమ్మాయిల హైస్కూల్లో స్కూల్‌ఫైనల్ క్లాసు చదువుతున్న రమ అనే అమ్మాయిని గాఢంగా ప్రేమించాడు. ఆ విషయాన్ని ఆ అమ్మాయి ముందు చెప్పలేకపోయాడు అబ్బాయి. "ఒరేయ్-ఆ అమ్మాయి నిన్ను ప్రేమిస్తోందిరా?" అని ఏ మిత్రుడైనా ప్రశ్నిసే "ఆవిషయం మనకెందుకోయ్ - మనం ప్రేమించాలనుకున్నాం-ప్రేమించాం-అంతే మనపని అయిపోయింది" అనే సమాధానం కొన్నాళ్ళు చెప్పినప్పటికీ ఆ అబ్బాయి పైన చెప్పిన తన మిత్రుల సలహా సహకారాల నర్థించి, ఆ అమ్మాయి నిజగృహానికి అంటే ఏలూరు నుంచి నూజివీడుకు ఆ అమ్మాయి జనకునితో సంభాషణలు జరిపేనిమిత్తం తరలి వెళ్లేడు. ఇదీ ఈ కథకు నాంది. మరొక విధంగా చెప్పాలంటే పునాది! ఆ అమ్మాయిపై తనకున్న ప్రేమకు చిహ్నంగా ఆ అబ్బాయి తనగెడ్డాన్ని పెంచేస్తూ, బ్లేడుల ఖర్చు తగ్గించుకోవటం మరొక విశేషం!

పట్టుబట్ట, విభూతిబొట్టూ, వీటిలో మొదటిది కట్టుకొని, రెండోది పెట్టుకొని, కైలాసరావుగారు లోపలనుంచి వచ్చారు.

అందరూ లేచి నమస్కరించారు,

"మీపేరేగదండీ కైలాసరావుగారు" అన్నాడు, భాస్కరరావు.

"అవును-మీరెవరు? ఏంకావాలి?" అని అడిగాడు కైలాసరావు.

అందరి తరపునా కుమార్‌లేచి, "మేం ఏలూరు నుంచి వస్తున్నామండి" అన్నాడు.

"ఓహో-బాగుంది. ఏమిటి విశేషం?" అన్నాడు కైలాసరావు.

సదాశివరావువైపు చూపిస్తూ "ఈ గెడ్డం అబ్బాయి వున్నాడు చూశారా? అన్నాడు కుమార్.

(తరువాయి 14 పుటలో )

## ప్రేమ-పిచ్చి-ఒక్కటే

(8వ పుట తరువాయి)

"అఁ—చూశాను. ఏమిటి? "కైలాసరావు ఆశ్చర్యంగా అడిగాడు.

"ఆ గెడ్డం ఎందుకు పెంచాడో తెలుసాండి? వెంటనే అడిగాడు భాస్కర్రావు.

"ఏ తిరుపతి మొక్కో అయివుంటుంది" కైలాసరావు చికాకుపడ్డాడు.

ఓ డజను చెక్కరకేళీలు, శేరుద్రాక్ష పళ్ళు, రెండు ఏపిల్ పళ్ళు, నాలుగుబత్తాయి పళ్ళు వుంచి మోసుకువచ్చిన బుట్టచూపించి "ఇది లోపల పెట్టించండి" అన్నాడు శర్మ.

"ఇవెందుకోయ్—" అన్నాడు కైలాసరావు ఏమనాలో తోచక.

సదాశివరావు టక్కునలేచి, "దేఁవుడి దగ్గరకూ, మీలాంటిపెద్దవాళ్ళ దగ్గరకూ పసివాళ్ళదగ్గరకువెళ్లేటప్పుడు, ఉత్తచేతులతో వెళ్ళకురాఅని మాభామ్మ చెప్పిందండి!" అని పాఠంలాగ అప్పచెప్పేసి, బడిపిల్లవాడిలా బెంచీమీద కూర్చున్నాడు.

కుమార్ సదాశివరావువైపు కోపంగా ఒకసారి చూసి, "తిరుపతి మొక్కుకాదండి మీరుకొంచెం శాంతంగావింటే, ఓ విషయం చెప్తానండి" అన్నాడు సమ్రతగా.

"శాంతంగా లేక, నేనేం పెద్దపులిలా కనుపిస్తున్నానటయ్యా" అన్నాడు కైలాసరావు, కొంచెం హాస్యంమిళితంచేసిన కంఠంతో, గుబురు మీసాన్ని కుడిచేతి వ్రేళ్ళతో సర్దుకుంటూ.

"అదికాదండీ—మరేం—మావాడు—అంటే వీడు, సదాశివరావులెండి— మీ రెండో అమ్మాయి రమని గట్టిగా ప్రేమించాడండి. అప్పటి నుంచి వీడిలా అయిపోయాడండి కుమార్ ధైర్యాన్ని పుంజుకుంటూ నెమ్మదిగా చెప్పాడు.

"ఏమిటి—మీరనేది?" అన్నాడు కైలాసరావు ఉగ్రుడై.

"మావాడు చెప్పింది అక్షరాలా నిజం సార్" అన్నాడు శర్మ.

వెంటనే సదాశివరావు లేచినిలబడి రెండు చేతులు జోడించి. నమస్కారమండి" అని ఓ అరడజను మందినైనాతీసుకువస్తానంటీ" అన్నాడు.

కైలాసరావు కోపం మిన్నంటింది. స్వరాన్ని గట్టిగాపెంచి, "ఇది బార్బరు షాపుకాదు. మీరంతా నోరుమూసుకొనిబయటకు నడవండి" అన్నాడు.

''అదికాదుసార్ ....'' అంటూ ఏదో చెప్పబోయాడు శర్మ.

''ఏదీకాదు—ముందు బయటకు నడవండి లేకపోతే ప్యూనుచేత గెంటించవలసివస్తుంది'' అనేసి, కైలాసరావు లోపలకెళ్ళిపోయాడు.

అంతవరకూ కిటికీ తెరలుతొలగించి రహస్యంగా పమిటి చెరగులు నోటికడ్డం పెట్టుకొని తొంగిచూస్తున్న మూడు ఆడతలకాయలు పక్కకు తప్పుకున్నాయి.

''నడవండిరా బయటకు'' అన్నాడు కుమార్ నీర్సంగా.

అంతా బయటకు వచ్చేశారు

శర్మ నెమ్మదిగా ''నేను ముందే అనుకున్నాను—మనం బయలుదేరబోతుంటే ఎవరోతుమ్మేరు." అన్నాడు.

''ఏడవలేకపోయావ్'' అని కుమార్ కసిరాడు.

ఇంతలో వెనకాలే పరుగెత్తుకుంటూవచ్చి కైలాసరావుగారి నౌకరు పళ్ళబుట్టను విసురుగా సదాశివరావు కందించి వెళ్ళిపోయాడు

సదాశివరావు జాలిగా "ఇక వేరే ఏమీ ఐడియా లేదా బ్రదర్?" అన్నాడు కుమార్ వైపు తిరిగి, గెడ్డాన్ని చేతితో రాసుకుంటూ.

"ఏ ప్లానుకైనా, ముందు, నువ్వు చెప్పినట్టు వినాలి. లేకపోతే ఏదీ సక్సెస్ కాదు'' అన్నాడు కుమార్, కోపాన్ని దిగమింగుతూ

అందుకు సమాధానంగా సదాశివరావు "మీరేంచెప్తే అది చేస్తున్నానుగా మిమ్మల్ని కాదని ఇప్పుడు నేనేంచేశాను—'' అన్నాడు, నీరశించిన స్వరంతో.

కుమార్ ఏమీ బదులు చెప్పలేదు—దీర్ఘాలోచనలో వున్నాడు, అందరూ స్టేషన్ చేరుకునిఏలూరుకుతిరుగుటిక్కట్లుకొన్నారు.

X X X X

సదాశివరావు రమకు స్కూలుకువ్రాసిన నాలుగు ఉత్తరాలు వాళ్ళ ఉపాధ్యాయినులు చించి, చదివి ఆమెను చివాట్లు వేశారనే విషయం విని దిగాలుపడి కూర్చున్నాడు.

"సదాశివరావ్!" అన్నాడు చిదానందం హుషారుగా ఈలవేసి.

"ఏమిటి—ఏదైనా ఐడియా వచ్చిందా:" అన్నాడు, సదాశివరావు, ముఖాన్ని అరటూకంతి చేసుకొని.

చిదానందం, సిగరెట్టు వెలిగించి, "నేనో ప్లాన్ వేశాను. ఆ ప్రకారం నువ్వు అక్షరాలా ఆచరించాలి" అన్నాడు.

"నువ్వేంచెప్తే అది చేస్తాను. చెప్పు" అంటూ సదాశివరావు చిదానందం చేతులు పట్టుకొన్నాడు.

చిదానందం సిగరెట్టు దమ్ము ఒక్కసారి గట్టిగాపీల్చి చెప్పాడు.

"ఏమీలేదు. రమ రిక్షావెనకాలేవెళ్ళి 'ఇంతకాలం, అనుక్షణం మిమ్మల్ని అనుస


35 సం॥ ల అనుభవం

అనేక వేలమందికి బాగుచేసినాము

వరిబీజములకు [బుడ్డ] బోద, బుడ్డవ్యాధులకు ఆపరేషన్ చేయకుండా బాగుచేయబడును.

వివరములకు:

రే అండ్ కో రిజిష్టర్డు

ఆసుపత్రి: నయాబన్ డిపోవద్ద

గౌలిగూడ హైదరాబాదు ఫోన్: 42870

# ప్రేమ-పిచ్చి-ఒక్కటే

రిస్తూ వచ్చి మీకు అపకీర్తితెచ్చాను. నన్ను క్షమించండి. ఇంక మీకు కనబడను. ఈ ఆఖరి ఉత్తరం మాత్రం దయచేసి చదువుకోండి" అనేసి, నేనిచ్చే ఉత్తరం ఆమెకిచ్చి వచ్చెయ్యాలి.

సదాశివరావు బిక్కముఖంవేసి "రమతో ఈ మాటలన్నీ చెప్పాలా?" అన్నాడు

"ఏం-ఆ అమ్మాయేమైనా మింగేస్తుందా? దయ్యమా-భూతమా?" చిదానందం గద్దించాడు.

"అబ్బే-నువ్వు చెప్పినట్టుగా అంటాను అన్నాడు సదాశివరావు.

"ఇప్పుడు చెప్పినమాటలు జ్ఞాపకం వున్నాయిగా-ముఖ్యంగా.... నువ్వు గెడ్డంతో రమకి కనుపించాలి" చిదానందం మరొక సారి గుర్తుచేశాడు.

సదాశివరావు "అలాగే" అని తల ఆడించి "మరి ఉత్తరంలో ఏం రాస్తావ్?" అన్నాడు సందేహంగా.

చిదానందం కలం, కాగితం తీసుకొని, ఒక పదినిమిషాలు వ్రాసి, ఆ కాగితాన్ని సదాశివరావు చేతికందించారు. అతడు దానిని తెరచి బిగరగా చదివాడు.

"రమాదేవి!

నేను జీవితంలో ఇంతవరకూ ఎవర్నీ ప్రేమించలేదు. ప్రప్రథమంగా మిమ్మల్నే ప్రేమించాను. ఆ విషయాన్ని ఉత్తరం ద్వారా తెలియపరచాను. సమాధానంకోసం ఎదురుచూశాను. జవాబుకోసం ఆత్రపడిజాబులు వ్రాశానేకాని, అవి మీ ఉపాధ్యాయులు చదవటం ద్వారా మీకు అవమానం జరుగుతుందని నేను ముందుగా భావించలేదు. ఏది ఏమైనా, ఇది తెలియకచేసినతప్పు, కనుక క్షమార్హమైనదని భావిస్తున్నాను.

నాకు ఇక చదువుమీద ఉత్సాహం నశించింది, బహుశః, ఇంక చదువు ఆపుచెయ్యవచ్చు. అయినా, అదంతా నా వ్యక్తిగత విషయం." మీతో చెప్పుకొనటంవల్ల ఫలితమేమీ వుండదు ఇక వుంటాను.

శలవ్

సదాశివరావ్

సదాశివరావు ఉత్తరాన్ని చదవటం ముగించి "ఇంత పెద్ద ఉత్తరం అనవసరమేమో" అన్నాడు సందేహంగా.

"ఏడ్చినట్లుంది నీ తెలివి_అదంతాఅలాగే వుంచు. అందులో ఏమీ మార్చకు"అన్నాడు చిదానందం.

అప్పటికి కుమార్, శర్మ, భాస్కరం ముగ్గురూ కలసి వచ్చారు. ఉత్తరం చదివి, ముగ్గురూ తమ సంతృప్తిని వెలిబుచ్చారు.

తర్వాత భాస్కరం అన్నాడు "రమ రేపు ప్రీ యూనివర్సిటీ క్లాసులో చేరుతోంది. ఇందాకా అడ్మిషన్ ఫారం తెచ్చుకొంది.

"అయితే, ఇకనుంచీ హాస్టలలోనేవుంటుందేమో" అన్నాడు సదాశివరావు గెడ్డాన్ని చేత్తోదువ్వుకుంటూ.

"ఏమో ఏమిటి - అక్షరాలా అంతే చేస్తుంది" సందేహనివృత్తి చేశాడు కుమార్ తనుచేసిన ఎంక్వయిరీని ఆధారంచేసుకొని.

ఆ మరునాడు సదాశివరావు, రమ రిక్షా వెనకవెళ్ళి చిదానందం చెప్పినట్లుగాచెప్పి, ఆ ఉత్తరాన్ని రిక్షానడుస్తుండగా రమ వడిలోకి విసరివేయటానికి నిర్ణయం జరిగింది.

* * *

మరునాడు మిత్రులంతాకలసి, సదాశివరావును ప్రోత్సహించి, ధైర్యంచెప్పి ఉత్తరాన్నిచ్చి పంపించారు.

రమ, ఒక లెదరు సూట్‌కేసు, బెడ్డింగ్ రిక్షాలో పెట్టుకొని, కాలేజీకి బయలుదేరింది. సదాశివరావు సైకిలెక్కి వెనకాలే బయలుదేరాడు. కొంతసేపు తర్వాత తిరిగి వచ్చేశాడు. మిత్రులతో "ట్రాఫిక్ బాగా వుంది. మాట్లాడటానికిగాని, కనీసం ఉత్తరం అందచేయటానికిగాని వీలుపడలేదు" అన్నాడు కొంచెం డీలాపడి.

"నీఖర్మ-" అన్నాడు శర్మ.

"పోనీ ఆ అమ్మాయిని మరచిపోకూడదూ?" అన్నాడు కుమార్ ఓదార్పుగా.

సదాశివరావు, వేయిముఖాలలంత విషాదంగా ఓ చిరునవ్వునవ్వి "ఆ పనిచెయ్యగలిగితే, ఇంతకాలం, ఇంత ప్రయాసఎందుకు పడతాను!" అన్నాడు.

అంతా మౌనం వహించారు.

కొన్ని రోజులు గడచిపోయాయి. సదాశివరావుకు రమతో మాట్లాడే అవకాశాలెన్నో అడుగంటిపోయాయి.

ఆనాటి సాయంకాలం మిత్రబృందం సరదాగా శివరావురూములో సమావేశమయ్యారు. సదాశివరావు దోషిలా, గదిలో ఓమూల కుర్చీలో కూర్చున్నాడు. గెడ్డం సరిచేసుకొంటూ.

"సదాశివరావింక, ఉరిపోసుకు ఆత్మహత్య చేసుకోవటం చాల ఉత్తమం!" అన్నాడు చిదానందం సిగరెట్టు ముట్టిస్తూ, తాపీగా.

అదివిని, సదాశివరావుకు కోపం వచ్చింది. "నాకేమీ అంతగలి పట్టలేదు. ఆ అమ్మాయి కాదంటే బ్రహ్మచారిగా వుండిపోతాను" అన్నాడు.

ఈ సారి, కుమార్ అందుకొని, "అవును నీకు ఆ అమ్మాయితో మాట్లాడటానికి లేని ధైర్యం, ఆత్మహత్యకు మాత్రం ఎక్కడ వస్తుందిలే?" అన్నాడు.


NOTICE

In the City
Small Causes Court at
Hyderabad-A P.

Before the Additional Judge
Small Causes Side

S. C. No. 736 of 1967

Between :—
Lalaji Narsamma ... Plaintiff,
Against
Harish Chandra ... Defendent
Claim :— Arrears of rent for Rs. 295-00 Paisa.

To,
Harish Chandra son of Mohanlal; Cast Hindu, aged about 31 years, Occupation Business; resident of Bir Bhangir Nai Basti Hyderabad-A P. No 14-11-840.

WHEREAS the plaintiff has filed a money suit for Rs. 295-00. against you. You are hereby summond to appear in this Court on 5-1-1968, at 11-00 A M; to answer the claim. Take notice that in default of your appearance the suit will be heard and decided in your absence.

This notice is issued by me in this by the order of the Court.

VENKATANARASHI
Advocate for Plaintiff

Date, 13-12-67

## ప్రేమ-పిచ్చి-ఒక్కటే

ఈసారి, తప్పకుండా అడిగేస్తాను రమని" అన్నాడు సదాశివరావు దృఢ నిశ్చయంచేసుకొన్న వాడిలాగా.

"ఆఁ ...ఆఁ.... ఈసారి మనవాడు తప్పకుండా అడిగేస్తాడు," శర్మ హేళనతో కూడిన స్వరంతో ఒత్తిపలికాడు.

"రేపు ఆదివారం ఉదయం కాలేజి హాస్టలునుంచి రమ బయటకు వస్తుంది. అప్పుడు పలుకరించకపోతే, ఇంక ఆత్మహత్యే శరణ్యం!" అన్నాడు చిదానందం అభిరు వార్నింగిస్తూ.

ఆదివారం ఉదయం, సదాశివరావు, చిదానందం కలసి, అరగంటసేపు ఆడవాళ్ళ కాలేజి బయట ఎదురుచూశాక, రమ. వాళ్ళ స్నేహితురాలితో కలిసి వచ్చింది. వాళ్ళ రావటాన్ని చూపించి. చిదానందం సదాశివరావు భుజాన్ని మోచేత్తో పొడిచాడు.

సదాశివరావు రమవెనకాలే వెళ్ళి, పది నిమిషాలన్నా పూర్తికాకుండా, సైకిలు మీద రంయ్యిమంటూ తిరిగివచ్చాడు "ఏం జరిగింది?- అసలు పలుకరించావా?" అని అడిగాడు చిదానందం.

"ఆఁ...నేను రమను ఇకనుంచిప్రేమించటం మానేస్తున్నాను" అన్నాడు. సదాశివరావు ఆయాసపడుతూ.

చిదానందం ఒక్కసారిగా ఆశ్చర్యపడి నవ్వేను ఆపుకుంటూ, ఇంతకూ ఏం జరిగిందో చెప్పు అన్నాడు.

సదాశివరావు చెప్పాడు—

నేనువెళ్ళి "రమగారూ!" అనిపిలచాను. ఆమె వెనక్కి తిరిగి, ఆశ్చర్యంగా నా వైపు చూసింది.

"నిజం చెప్పండి—నేనంటే మీకు ఇష్టం లేదూ - నన్ను మీరు ప్రేమించటంలేదూ?" అని అడిగేశాను.

రమ నవ్వి "లేదు" అంది.

నాకు కోపంవచ్చి "అబద్ధం!" అన్నాను. గట్టిగా.

రమ వచ్చేనవ్వు ఆపుకుంటూ "అయితే మూడుసార్లు చెప్తావినండి లేదు - లేదు - లేదు - చాలా?" అంది.

ఆ పక్కనున్న అమ్మాయి కూడా నవ్వుతోంది, అక్కడితో నాకు కోపంవచ్చేసింది. "మిమ్మల్ని మాత్రం నేను ప్రేమిస్తునేమిటి—? "అనేసి, తిరిగి వచ్చాను— సదాశివరావు చెప్పటం ముగించాడు.

చిదానందం, సదాశివరావుకలిసి, రూముకువస్తుంటేదారిలో సదాశివరావు ఒకబార్బరు షాపులోదూరి, "ఈ గెడ్డాన్నికాస్త వెంట్రుక ముక్కకూడా మిగల్చకుండా గీకి పారెయ్. అంటూ, కుర్చీలో కూర్చున్నాడు అద్దం ముందు,

ఏదో సినిమాలో భానుమతి పాడిన పాట "ప్రేమా - పిచ్చి - ఒకటే " అని వినిపిస్తోంది ప్రక్కనేవున్న కాఫీహోటలులోని రేడియోలోంచి.

ఈ విషయంలో చిదానందం ఇప్పటికీ అనేదేమిటంటే. "థియరీప్రకారం, రమ కూడా సదాశివరావుని ప్రేమించితీరాలి" అని.

★

## నేటి నవలలు

(6 పుట తరువాయి)

చెప్పిన వివిధ సమస్యల్ని యథాతథంగా చిత్రీకరించి వాటిపరిష్కారాలకు చక్కని సూచనలు చేసినయెడల సమాజానికెంతో మేలు చేకూర్చిన వారవుతారు.

అంతేగాని, ముందుచెప్పినటుల రచయిత(త్రు)లు ఎన్నడూలోక సహజమైన బలహీనతలకు బానిసలై ప్రచారం కొరకు రచనలు సలుపకూడదు. మానవహృదయమును సంస్కరించి వికసించినట్లుచేసి. పరిమితమైన జాతీయ భావంనుండి అంతర్జాతీయ భావమేర్పడుటకు మార్గదర్శియే 'నవల' మానవ హృదయాలలో పరివర్తన తీసుకురాగల శక్తి. వ్యవధిత హృదయాలకు ఆరోగ్యం చేకూర్చే ఔషధం 'నవల'. యువతీ యువకుల్లో భావనాశక్తి, శీల నిర్మాణం విజ్ఞాన తృష్ణ పెంపొందింపచేసే మహత్తర సాధనం అది. ఇట్టివిశిష్టలక్షణ సమన్వితమైన నవల ప్రయోజనం ఏమిటోగుర్తించి బాధ్యతా ధర్మముల ప్రభోదించే ఉత్తమ నవలలు అందించుటకై రచయిత(త్రు)లు ఈనాడయినా పూనుకోవటం శ్రేయస్కరం.


## ప్రకటన

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

S. C. 664/65 E.P 60/67

DHR మూలగాని పెదసుబ్బారెడ్డి

ఎదిరి

JDR గాలి జానికిరామిరెడ్డి

గుంటూరు డి॥ బాపట్ల తాలూకా చీరాల సబుడి॥ మోటుపల్లి శివారు అడివీధి పాలెం గ్రామములోని JDR తాలూకు జప్తుఅయి వేలం కావలసిన ఆస్థివివరం.

1. డిసె. 157/2 య 0-96 సెంట్లలో య 0-26 సెంట్లు మెరక

2. డిసె. 157/? య 1-13 సెంట్లలో య. 0-63 సెంట్లు మెరక.

యీరెండు అయిటములు కలిసి య 0-88 సెంట్లు.

వేలం వాయిదా 8-1-68

సర్కారు పాట రూ 150-00

తాకట్టుకు లోడివేలం 400. 00

కావలసియున్నది.

జి పాండురంగ విఠల్‌గారు

DHR తరపు అడ్వొకేటు 16-12-1967

## ప్రకటన

SUB-COURT KAVALI

E A No. 249/67

S. C. 201/67

వాది/DHR మన్నెకొండయ్య

Vs

ప్రతివాది/JDR: రత్తుబక్కయ్య

డిక్రీ అమలు నిమిత్తము small case నుంచి అసలు సబ్‌ట్రాన్స్‌ఫరు పిటిషను. పెట్టినందున నీకుగల ఆక్షేపణలు తెలుపుకొనుటకు తే. 12-1-68న వాయిదా వేసినారు. గనుక ఆరోజు 10గం॥ పై కోర్టుకు హాజరై నీకుగలఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమున తీర్మానించబడును.

టి. రామమూర్తి
Advocate for DHR